గురువులు

జీవిత చరిత్ర

సొరకాయస్వాములవారి చరిత్ర-2


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100071662

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం

పెరకాయస్వాములవారి చరిత్రము

రెండవ భాగము.

రచన:

అ. బాలసుబ్రమణ్యం అయ్యర్.

బి. ఆర్. యం. క్రిష్ణస్వామి నాయుడు


ప్రచురణ:

శ్రీరకాయస్వామి కైంకర్య సమాజము

మద్రాసు.

1962

విషయసూచిక



యణవనము లోని శ్రీ స్వాములవారి దేవాలయము

ముందుమాట

ౖ సొరకాయస్వామి కైంకర్య సమాజం వారిచే 1958-వ సంవ
ఁ "శ్రీ సొరకాయ స్వాములవారి చరిత్రము" యనెడి పుస్తకం
ప్రచురింప బడినది. దీనిలోని అంశములన్నీ 1911-వ సంవ
శ్రీ టి. భక్తవత్సలం గారిచే ఇంగ్లీషునందు వ్రాయబడిన
నుండి గైకొని ఆంధ్రీకరించబడినది. గత సంవత్సరం
ంవారి జీవితము, బోధనలు మొదలగు వాటిని గూర్చి. వారి
ిష్యుల గూర్చి కీర్తిశేషులు శ్రీ బాలసుబ్రమణ్యం గారిచే తమిళ
శ్రీ సొరకాయ సిద్దర్" అను పుస్తకం విరచింపబడి ప్రచురింప

లుగులో ప్రస్తుత పుస్తకంలో మొదటి ఐదు అధ్యాయాలు కూడా
లు శ్రీ బాలసుబ్రమణ్యం గారిచే ఆయన మరణించుటకు ముందు
డినది. ఈ అధ్యాయాలు అన్నీ చిత్తూరునుండి వెలువడు "పల్లె
వేయబడినవి. స్వాములవారు జీవించి ఉన్న కాలంలో, ఆటు
వారి అత్యద్భుత చర్యలతో కూడి వున్న మిగతా అధ్యాయాలు
శ్రీ జె. వి. శ్రీనివాసులు నాయుడు, మరియు టి ఆర్. క్రిష్ణ
ాయుడుగార్లచే చదువరులకు యీ పుస్తకంలో చేర్చబడినవి.

దువరులందరు శ్రీ సొరకాయస్వామి భక్తులై వారి ఆశీర్వాదాలు
ంరు గాక.

—శ్రీ సొరకాయస్వామి కైంకర్య సమాజం.



శ్రీ సొరకాయస్వాములు

సారకాయలస్వాములవారి చరిత్రము

మొదటి అధ్యాయం — పీఠిక

ా మండలమున పురాతన కాలం నుండి నాగరికత కలిగి మహో
తిలో వేలాది ఏండ్ల నుండి ప్రఖ్యాతి చెంది భూమాత కిరీటంలో
మణిగా వెలుగుచుండినది మన భారతదేశం. మనుష్య వర్గం
తిలో ఎంత ఉచ్ఛస్థితిని పొంద సాధ్యమో అంత స్థితిని పొంది
మనుష్యుడు తనయొక్క అభిలాషకు లక్ష్యమగు ఆనందాన్ని
యి, ఆనందానికి దారి ఆత్మ తత్వమేనని ఎరిగి అందులో
స్థితులం చేరి బ్రహ్మానందాన్ని అనుభవించి ఆ దారియే అన్నిటి
త్తమమని తెలిసికొనెను. ఇట్లు తత్వమనే వృక్షంలో మాగిన
వేదములు. వేదములు అనాదియైనవి. వేదకాల నిర్ణయము
న కసాధ్యం. మన భారత భూమి వేద భూమి, పుణ్య భూమి.
్ముడు అవతరించుటకు తగువైన భూమియని పలుమారు అవత
'పరిత్రాణాయ సాధూనాం, వినాశయచ దుష్కృతాం, ధర్మ
ార్థాయ సంభవామి యుగే యుగే" అని ధర్మమును నెలకొల్పిన
శేషత్వము భారత భూమికే కలదు. ఈ భూమిలో ఆత్మ తత్వ
ం కొంత చల్లబడి ధర్మం తగ్గినప్పుడెల్ల మహాత్ము లవతరించి
ణ చేసిరి. ఇట్లు జరగడం దైవనిర్ణీతం. ఇట్టి భాగ్యం మనదే.

ఇట్లవతరించిన మూర్తులే శంకరులు, రామానుజులు, మధ్వా
్యలు, కబీర్‌దాసు. గురునానక్, శ్రీ కృష్ణచైతన్యులు, అప్పర్,
ౕరర్, తిరుజ్ఞాన సంబందర్, రమణ భగవాన్, మరి ఎందరెందరో
ీశ్వరులు, సిద్ధపురుషులు.

సమీప కాలమున దక్షిణ దేశంలో అవతరించిన మహాత్ములు
ాను చిత్తూరు మండలంలో శ్రీ సొరకాయ స్వామివారను సిద్ధ
ఫలు. మరిన్ని తిరిచ్చినాపల్లి మండలంలో తాయుమానవర్లు. వీరిరు
సమకాలీకులు. శ్రీ సొరకాయ స్వామివారు క్రీ. వె. 1700 సం॥
ించి 202 సంవత్సరాలు జీవించి, క్రీ. వె. 1902 సంవత్సరం
ఇం చెందిరి. వీరు చేసిన దైవచర్యలు వర్ణనాతీతం. ఆశ్రయించిన
ఆదరించెను. లౌకిక రీతిలో లోపల బాధలు పోగొట్టి జ్ఞానమొసం
కేవలం జ్ఞానాపేక్ష కలవారికి ఆత్మతత్వంలో ఉన్నత స్థితులం
హాయపడి, కొందరిని గొప్ప సిద్ధులుగ చేసెను. వీరిని గొప్ప
త అని వర్ణించుట ఏ మాత్రం అతిశయోక్తి గాదు.

శ్రీ సొరకాయ స్వాములవారి జీవిత కాలంలో వారిని ప్రజలు
డుచుండు దైవమని యెన్నుకొనిరి. వారి దైవశక్తి దేశమంతటా
ది ఉండెను. సమీపంలో ఉన్నవారే కాక చాల దూరదేశస్థులను
ఆకర్షించిరి. ఉదాహరణంగా కాశీ నివాసస్థుడైన ఒక బ్రాహ్మణ
తన అభ్యాసంలో కొంత చిక్కుపడి, అట్టి చిక్కు తొలగించు
ప ప్రయత్నింప తమ దివ్యదృష్టితో నారాయణవనంలో మూర్తి
ప్రకాశించుచుండుట చూచి, అచ్చోట చేరి స్వామిని దర్శించి
ఁ రోజులు అచ్చటనే నిలచి, మనోరథం సఫలీకరించుకుని
ారిని పొగడి, తన గృహం చేరెను. బ్రాహ్మణ యోగికి హిందీ
్కుటే తెలుసును. సిద్ధులవారికి ఆ భాష అపరిచితం. వీరి సంభా
'నంలో జరిగెను. యోగుల తత్వం, స్థితిని సామాన్యులు ఎరుగ

సొరకాయ సిద్ధుల అనుగ్రహించే మూటలమ్మ అను ఒక
ాగి కాళహస్తికి సమీపంలో నుండు ఆకృతి యను గ్రామంలో
్యతిగా వెలుగుచుండి సిద్ధి పొందెను. మడుగుస్వామి యను
ాగి కాళహస్తి ప్రాంతమంతా తిరుగుచుండి మహా నిర్యాణం
. మదరాసు వాసులైన చట్టిపరదేశి అను ముంతపరదేశి సిద్ధ
ు మహోన్నత స్థితి పొంది నిర్యాణం చెందిరి. కుమారకుప్పం
అనువారు తమ జీవితమంతా మనుష్య సమూహానికి చాలా
పడిరి. ఇంక ఎందరెందరో ఉన్నత స్థితి కెక్కారి.

) సొరకాయ స్వామివారు సిద్ధపురుషులు. భారత దేశంలో
కాలంలో నున్న సిద్ధులవలె ఆత్మశక్తి కలిగి అద్భుత చర్యలతో
ఁన చేస్తూ, అధర్మాన్ని ఖండిస్తూ శిష్యులను కాపాడు చుండిరి.
ుకు ప్రకృతి, వికృతి లోబడి ఉండెను. ఉదాహరణంగా, ఒక
విస్తారంగా పడుచుండిన వాన వారి ఆజ్ఞానుసారం బాట వెంబడి
ండిన బండి, ఎద్దును వర్షించి చుట్టు వర్షించు చుండెను. నాలుగు
దిక్కులు చుట్టూను వర్షించుచుండునప్పుడు బండి తడవకపోవడం
ారం. మదరాసు నుండి బొంబాయికి పోవు మెయిలు సిద్ధుల
ఐదు నిమిషాలు ఆగిపోయెను. ఇంజనులో ఏలాటి లోటు
ైవరు యంత్రం త్రిప్పినాకూడా బండిపోలేదు, ఈ సమయంలో
ు తమ చేతనున్న కర్రను ఖడ్గముద్ర రీతిలో పైకెత్తుకుని
. తరువాత ముద్రహస్తాన్ని మార్చి, చేతనున్న కర్రను ప్రక్క
తడవుగా బండి ప్రయాణమయ్యెను, ఈ విధంగా వారి ఆజ్ఞకు
మే గాక వికృతి కూడా లోబడి నడచెను.

ఇట్టి మహాత్ముడు చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకాలో నారాయణ
పురాణ ప్రఖ్యాతి చెందిన పురాణ దివ్యక్షేత్రాన అరుణా నదీ
నిర్యాణమై అచ్చట సమాధి చేయబడి ఉన్నారు. సమాధిపై
వాలయము కట్టబడి ఉన్నది. ప్రతి సంవత్సరం వారు సిద్ధిపొందిన
వమి రోజు గురుపూజ వారి శిష్యులచే వైభవంగా జరుపబడు

ారకాయ స్వాములవారి జీవిత చరిత్ర తెలుగు, ఆంగ్లం, తమిళ,
ాషల్లలో సొరకాయ స్వామి కైంకర్య సమాజం వారిచే ప్రచు
ఉన్నది.

నారాయణవనము

'రాయణ మండలం చాలా పురాతనమైన పుణ్యప్రదేశము. ఉత్తర
త్తర వేంగడము (వడ వేంగడము) 'కలౌ వేంకటనాయకః' యని
గాంచిన ఏడుకొండల వారి మహాస్థలమున్ను, అందుకు కొంత
'గాన్ను కాళహస్తి ప్రాంతాన్న భక్తాగ్రేసరుడగు కన్నప్ప
), ముక్తిగాంచిన వాయులింగ ప్రతిష్ఠా విశేషం కలిగిన
స్తి క్షేత్రమున్ను ప్రకాశించుచున్నవి. నారాయణవనానికి పూర్వ
సూర్యనారాయణమూర్తికి గాను నిర్మాణింపబడిన ఆలయం
నైపుణ్య విశేషంబు గలిగి, ప్రతి సంవత్సరాన రవి మీనరాశి
ప్రవేశించిన పన్నెండు, పదమూడు, పదునాల్గవ దినాలలో
క్మ సాయం సమయాన్న క్రమంగా మూలమూర్తియొక్క
నాభి, కిరీటం వీటిపై ప్రకాశించు విశేషత్వం గలది. నారాయణ
దక్షిణాన్న రత్నసభగా అమరిన తిరువాలంగాడు అను పురాణ
గాంచిన ఈశ్వరాలయమున్ను. తిరుత్తణిలో ప్రసిద్ధిగాంచిన
స్వామి ఆలయమున్ను, శోళింగపురాన విఖ్యాతిజెందిన యోగ
-మూర్తి క్షేత్రముల మధ్య వెలయు ప్రదేశాన్న. అరుణానది
సొరకాయ సిద్ధుల వారు తమయొక్క నివాస్థలమున నిర్మిం
ం.

యణవన ప్రదేశాన్న శ్రీమన్నారాయణుడు విహరించుచుండి
పురాణాలు ఘోషించుచున్నవి. ఈ ప్రదేశం తిరుపతి ఏడు
ప్రదేశానికి చేరినది. పూర్వకాలాన ఈ ప్రదేశంలో అనేక
ం, యోగులు, సిద్ధులు నివసించుచు. యీ ప్రాంతమంతయును
చేసిరి. సమీపకాలాన్న సొరకాయ సిద్ధులవారు యీ ప్రదేశాన్ని
ప్రకాశింపజేసిరి.

ారకాయ సిద్ధులవారు ముందు తిరుపతి ఏడు కొండలయందు
కేసి. యోగం నభ్యసించి, మౌనవ్రతులై. దిగంబరుడుగా
ు, ఆత్మతత్వంలో మహోన్నతస్థితికి యెక్కెను. తిరుపతి ఏడు
ప్రదేశం మానవులు ఆత్మిక అభివృద్ధి చెందుటకు సహాయపడు
ణం గల్గినదని తమిళ కవిచక్రవర్తియగు కంబరు, తమ రామా
వర్ణించియున్నారు. ఇటువంటి పుణ్యప్రదేశాన్ని వారు అభ్యసించి
ం గాంచిన పిదప లోకోద్ధారణార్థం నారాయణ ప్రదేశం చేరిరి.
రి జీవితకాలాన్న వారిని గురించి భక్తుల స్తోత్ర పాటలలో
ి పద్యాలు యీ క్రింద యివ్వబడినవి :

తిరుపతి కొండల క్రిందట
వరుసగ మౌనవ్రతోపవాసంబు లదు
స్తరకానఁదిరిగి వెల్గెడు
సొరబుట్టల వేసదారి! సురమునివర్యా!

నారాయణ వనమందున
వారితగతి నెల్లవారు బలిసి గొలువ స
త్కారంబుల నన్నింటిని
జూరంగొనవయ్యా! జియ్య సురమునివర్యా!

స్వాములవారి - చరిత్రము

ొరకాయ సిద్ధులవారు సమూహమున ప్రధమంగా కనబడి సుమారు డెబ్బది యేండ్ల ముసలివారిగా కనబడిరి. వారి లక్షణ ు: దాల్చిన శిరస్సున సామాన్య గ్రామస్థునివలె చుట్టబడిన , చిరునవ్వు వెలుగు ముఖాని , ఘనమైన కనుబొమ్మలు, ులె మెరయు కన్నులు, పొడవైన నెరసిన గడ్డం, సొరకాయలు చుండెడి కావడి అమరిన భుజం, వీపుమీదను కొన్ని సొర పాత పేలికల మూట, వామనరూపం, వయస్సుచే గూని ుకచేత కర్ర, మరియొకచేత వారి సంచితమొ యును రీతి రెండు ులు, భిక్షటనము చేస్తూ పెద్దల దర్శనం. వీరి కాయము స్ఫుర . సమయం వచ్చినప్పుడు కోరిన రూపం దాల్చు శక్తిగలవారు. సప్పం స్వామివారికి వుపదేశం చేసిన కాలాన్న మగ, ఆడ ని ఒక్క శుద్ధ బ్రహ్మ స్వరూపముగా దర్శన మిచ్చిరి.

ద్ధుల జీవితం సామాన్యులవలెకాదు. వారెంత కాలం జీవించ నిన అంతకాలం జీవించగలరు. వారు జీవితంలో తమయొక్క పాప పుణ్యాలు రెండున్ను హరించి మధ్యస్థితిజేసి ముక్తి రు. సొరకాయ సిద్దులు ప్రధమంగా క్రీ. వె. 1770 సం॥ యేండ్ల ముసలి వారుగా కనపడినప్పుడు పుత్తూరులో ఒక సత్రం ముందు సిద్ధులవారి ఆశ్వీర్వచనం కోరి అందుకుగాను టెంకాయ లం పంపిన ఖర్చు సత్రం నిర్మించినవారి లెక్కలలో కనబరచ ుడి, అందువలన వారు సుమారు క్రీ. వె. 1770 సం॥లో ుచి ఉండవచ్చునని నమ్మబడుచున్న. ఆ కాలం నుండి వీరు

తిరుగుచూ, జన సమూహమునకు గొప్ప సహాయం చేస్తూ తన్ను చేరినవారిని కాపాడిరి ధర్మరీతిగా కోరినవి వారికిచ్చిరి. విరోధమైన పనులు వారికిగిట్టవు అట్టివారు ఎంతటి వారైనను పెకలగొట్టుదురు. పురాణకాలంలో సిద్ధపురుషులు ఎట్టి గొప్ప చేసిరో అట్టి పనులను వీరును చేసిరి. వీరి దివ్యచరిత్ర చాల చిత్రం. వీరిని నేరుగా చూచినివారు యిప్పటికిని వున్నారు. వీరి వరిని తాతా యని పిలుతురు ఈ సురతాత యీ నాటికిని తమ గొల్చి ఆదరించి కాపాడుచున్నారు.

మారకుప్పం స్వామి యనువారు సొరకాయ సిద్ధులవారి శిష్యు కరు. వీరికి తామును సిద్ధులవలె శక్తిని సంపాదించవలెనని అభిలాష వుండెను. వీరు బాల్యమున సిద్ధులవారి నారాయణ నొకప్పుడు సందర్శించినప్పుడు సిద్ధులు "అబ్బాయీ, నీవు నీ గో తలమీద చాలా బరువు మూటలు మోయవలను" యనిరి. త కాలానికి కుమారకుప్పం స్వాములవారికి తగు ఉపదేశం చి తిరుత్తణికి సమీపాన్న 'నంది' నదియొడ్డున వేకువజామున కు నిరీక్షించుచు సిద్ధులవారు వేచివుండిరి. మరికొంత సేపటికి కుప్పం స్వామి అచ్చటికి వచ్చి, సిద్ధులవారిని దిగంబరస్థితిలో డ కానటువంటి శుద్ధ పరబ్రహ్మ స్వరూపముగ గాంచి ఆశ్చర్య చివలన సిద్ధులవారు శుద్ధ పరబ్రహ్మ స్వరూపులని తెలియు కుమార కుప్పం స్వామివారు వుపదేశం తీసుకొన్న తరువాత ప పెక్కువిధాల సహాయం చేస్తూ నచ్చిరి.

కానొకనాడు ప్రాతఃకాలాన్న సిద్ధులవారు శిష్యులతో ఒకచోట

డిఉన్నప్పుడు ప్రక్కనగల నొకవ్రూనుపై రెండు పక్షులుండెను,
నొకటి శాంతంగా నొకేచోట కూర్చుండెను మరియొకటి
ల నెగురుచు పండ్లను దినుచుండెను. సిద్ధులవారు ప్రక్కనున్న
ంచి "చూచావురా, వీడు శాంతంగా కూర్చుంటే, వాడు కనబ
లను తినుచున్నాడు, శాంతంగా వూరుకున్నవాడే పరమాత్మరా"
ఇది ఋగ్వేదములోని వాక్యం. వేదస్వరూపుడైన పరమాత్మ
మయినవారికి వేదసారం తెలియడం సహజం.

— — —

నాల్గవ అధ్యాయము

సిద్ధపురుషులు

) సొరకాయ సిద్ధులు సహజ సమాధి స్థితిలో సామాన్యు ులతో కలిసి మెలసి తిరుగుచుండిన సిద్ధపురుషులు, వారు ' కనబడుచుండినను సూక్ష్మ స్థితిలో సర్వవ్యాపిగా పరమాత్మ ని దెందు చూచినా యందందు కనబడుచుందురు ఇంతటి గొప్ప తన్నాశ్రయించి వచ్చినవారి తత్వమెట్టిదో అదేవిధంగా వర్తించుదురు. అనగా తానున్న వారిలో ఒకరుగా నటించుచు పెద్ద చిన్న అనే లేనిపోని హెచ్చుతగ్గులను రానివ్వరు. ధనికుల ధికారులతోను, బీదలతో బీదవారుగాను, భిక్షుకు తో భిక్షుగానున్న దురు. పరబ్రహ్మముతో లీనమైన వీరిలో మూర్తీకభవించి ఎన్ని దేవాంశములుండినను, సామాన్యులవలె తాను ను తోకూడా దేవాలయాలకు పోవుదురు. గుడిలోనున్న మూల అవాహనం అయివుండు ప్రణవశక్తి, సిద్ధులవారియందున్న ండు కారణాలచే కొన్ని విశేషదృశ్యాలు కనబడును.

క సమయంలో గూడూరులో తహసీలుదారుగా పని చేస్తున్న ప్పస్వామి శెట్టి యం. ఎ. గారును, మరికొందరు భక్తులును రుమలకు వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్ళినప్పుడు సిద్ధుల కమతో దర్శనానికి రమ్మని ప్రార్థింప వారును సమ్మతింప ను కలసి తిరుమల కొండకు వెళ్ళిరి. అచ్చట వారందరు కాలకృ ర్తిగావించుకొని సిద్ధులవారినింబిలుచుకొని స్వామిదర్శనానికి

వారందరు మూలమూ_ర్తిని కొంతసేపు నిర్మలంగా నిలచి చేయుచుండిరి. తరువాత చూచుకొనగా వారి మధ్య నిలబడి ిద్ధులవారు కనబడలేదు. చాల భ_క్తి శ్రద్ధలతో పిలుచుకొనివచ్చి న:దనందులకు వారందరు అత్రుతలో నలు ప్రక్కల చూడ ీరందరును కొంతసేపు మూలమూ_ర్తియందు మనస్సు లీనమై సమయంలో అతి సూక్ష్మస్థితిలో నున్న సిద్ధులవారుమూలమూ_ర్తి నుంతర్యామిగా వుండి తన్నుపరుల ఆతురతతో వెదకినంత ం వారి మనో భీష్టము నెఱవేర్చుటకు మూలబింబము నుండి ్ భక్తులు గోష్ఠిలో చేరిరి. అందరును చెప్పలేనంత ఆశ్చర్య

ద్ధులవారికి ఆత్మిక సహాయం పొందుటకు సత్పాత్రమయినవారు ్పుడు వారికి దీక్షయిచ్చి అభివృద్ధికి తేవలననే యభిలాష ఉండి ట్టివారు సమీపించినప్పుడు వారికి దీక్షయిచ్చి పైస్థితులం జేరం ుు. ఆత్మిక సంబంధంగా సలహాలు యడిగేవారికి పూజలు. ంకంటే ధ్యానమే మేలని చెప్పుదురు. అప్పుడప్పుడు "అడుగు ో చేయివేసేవారు. లేదేరా" యని చెప్పుదురు. అడుగుకడుపు నాభిప్రదేశం. ఇదియొక యోగస్థానము. ఇచ్చట ఈశ్వరుడు మాడుచున్నాడని చెప్పుదురు. తమిళ శైవసమయాచార్లయిన ుమూ_ర్తి స్వామి అమాత్తూర్ పదిగంస్తోత్ర పాటములో నాభికి నాలుగు వ్రేళ్ళ స్థానమున ఈశ్వరుడు తాండవమాడుచున్నాడని ున్నారు. ఇందు మూలమున వీరిస్థితి యెట్టిదని వీరికి తగువైన పైస్థితులం జేర సహాయం చేయవలననియే ఆతురత వుండినదని ంగుచున్నది.

సిద్ధులవారి ఉపదేశము చక్షుర్దీక్ష యనగా నేత్రములతో శిష్యుని ునను చూడడమువలననే ఆత్మసక్తిని, ప్రాణహుతిచే శిష్యునిలో పెట్టడం లేక. హ_స్తదీక్ష యనగా చేతితో స్పర్శించి అట్టి సంబం

3

ాలమున ప్రాణహూతి చేయడం వారి పద్ధతి. ఇంతేగాక తమ
కు తమ భిక్షాపాత్రనుండి మహా ప్రసాదంకూడా యిత్తురు.

సిద్ధులవారివల్ల అనుగ్రహింపబడిన శిష్యులను "నీ బిడ్డకు నీవే
ోయవలనని పరిభాషతో చెప్పి. అభ్యాసంలో మరికొంత ఆత్రుత
కావలనని చెప్పుదురు. ఈ విధంగా ఉత్సాహపరచి శిష్యులను
స్థితికి తీసుకొనివత్తురు చట్టి పరదేశియార్. ముంత పరదేశియార్
ఖురువరికి చక్షుర్దీక్ష యిచ్చి వారిని సిద్ధులుగా చేసిరి. మద్రాసు
ిషను కమీషనరుగా ఉండిన బి. రామానుజులు నాయుడు వారితో
వారొకప్పుడు సంభాషించుచుండినప్పుడు వారి కుడిచేతివి సిద్ధులు
ట్టగానే, వారి మాటలు ఆగిపోయి, స్థంబించి నిలచిపోయి. కండ్ల
ార డారగా కన్నీరు ప్రవహింపగా అంతరాత్మయందు పూర్వక
నుభవం కలిగెను. ఈ విధంగానే సిద్ధులవారు అనేకులను
కు చేర సహాయపడిరి, వారిప్పుడు సమాధియయి వుండినను
కిని ఆత్మీకంగా మానవుడు అభివృద్ధి చెందుటకు, అంతర్యామిగా
హాయ పడుచున్నారు. అన్ని విద్యలకు శ్రేష్ఠమైనది. బ్రహ్మ
అట్టి విద్యా విధాన మొసంగువారికి మరెవరుగాని యీడురారు.

ఐదవ అధ్యాయము

ముఖ్య శిష్యులు

మూటలమ్మ

ారకాయ సిద్ధులవారికి చాలా శిష్యులుండిరి. అట్టి శిష్యులయొక్క ృత్తాంతం మనకు పూర్తిగా దొరకలేదు. వారు ప్రసిద్ధికెక్కిన జరిగిన కొన్ని సంభవములే మనకు తెలియుచున్నవి. వారి చర్చించుటవలన వారి ఆచార్యులైన సిద్ధులవారి శక్తి పరిపక్వం ునను.

ల్లూరు జిల్లాలో నొక కుగ్రామమున నెనిమిదేండ్ల బాలిక పశు షతుండినది. అందువల్ల నా బాలిక యాదవకులమునకు చెంది ని యూహించదమైనది. ఆమె సద్గుణ సంపన్నురాలు. ఆమెను ంనవారి మనస్సున ప్రేమానురాగము కలుగజేయ స్వభావము ్తర్కార్యలకు తగు పాత్రయని యితరులు తలచునట్లు చేయ ులది. దైవజ్యోతి వీచు మణి వంటిది.

ుఠబాలిక వుండిన గ్రామమున పేరు ప్రఖ్యాతిగాంచిన యొక స్తులుండిరి. వారొకప్పుడు కాశీయాత్రకు ప్రయాణమైరి. వారికి ుకాలములలోనను, యాత్రచేయు క్షేత్రములలోనను యీదైవ సహాయపడునని తలంచి ఆ బాలికనుకూడా తమతో పిలచుకొని

యాత్రికులు కాశీనగరము చేరగానే నచ్చట యొక బ్రాహ్మణోత్త
ి చాల స్నేహముగా నుండిరి. ఆ బ్రాహ్మణోత్తముడు తపస్సం
న. ఆత్మశక్తి చెందిన పరమ భాగవంతుడు. వీరి కరుణా కటాక్ష
ములు పనికత్తెగా వచ్చిన చిన్నదానిపై పడెను. అయస్కాంతం
ున సూది చలించునటుల. నా బాలిక తండ్రివలెనుండిన యా
ణోత్తమునియందు భక్తి విశ్వాసం చూపెను. యాత్రకువచ్చిన
వచ్చినపని పూర్తిచేసుకొని తమ స్వగ్రామమునకు పోవు సమయ
బ్రాహ్మణునివద్దకు శెలవు పుచ్చుకొనుటకు వెళ్ళిరి. బ్రాహ్మణుడు
శె.వొసంగుచు. వారివెంట తెచ్చిన చిన్న దానిని తనవద్దనే
మంచిదని చెప్పి వారి యభిప్రాయమడిగెను. చిన్నదాన్ని తన
ద్ద పనికత్తెగా నుంచుకొనవలెనని వారి యభిప్రాయము.
కు వచ్చిన కుటుంబకామందు చిన్నదానికి బ్రాహ్మణుల యభి
ం చెప్పి యామె యభీష్టమడిగెను. అందులకామె తన అభిప్రా
ాడా అల్లే యని. అచ్చటనే నిలచి వుండ తలచెనని తెలిపెను.
ర్వజన్మ సుకృతం. యాత్రికులు చిన్నదాని యిష్టప్రకార
ు బ్రాహ్మణోత్తముని యింట విడచిపెట్టి వెళ్ళిపోయిరి ఇందు
ున యీ చిన్నది అనాధబిడ్డయని తోచుచున్నది.

వ బాలిక బ్రాహ్మణోత్తముని యింట బాగుగ నమరివుండి వారి
కు సంతోషం కలుగనటుల పనుల నిర్వర్తించుచు. వారి ప్రేమ
ం సంపాదించెను. కొన్ని సంవత్సరములు గడచినవి. చిన్నదాని
ిస్సువలన బ్రాహ్మణుని యిల్లు సకల సంపదలతో వెలిగినది.
మమున బాలిక యువతి యయ్యెను. తండ్రివలె కాపాడుచు
బ్రాహ్మణుడు యామెకు యుక్తవయస్సు వచ్చినందున తగు
ంచి. గృహస్థాశ్రయంను తెలిపిరి. ఈ వార్త వినినవెంటనే
తన ఒక్క పూర్వజన్మ వాసన పీచనారంభించెను. ఆమె చాలా
ంతో మృదుభాషలో "అయ్యా! నాకు పురుషుడు పరమాత్ముడే!
ాక నేను వేరెవరిని మనస్సున తలచను" యని తన వుల్లమున

ఆత్రుత బైట కనుపడులాగు కన్నీరు పొంగ స్థంభించి నిలచి
. ఆమె చాల తీవ్రమైన ముముక్షు. ఆమె చెప్పిన వాక్యాలను.
లచివుండిన దృశ్యమును బ్రాహ్మణుని మనస్సున ఆనందము
సినవి. ముముక్షు ఒకటె అభిలాష సిద్ధించులాగు బ్రాహ్మణుడు
ఉపదేశించెను.

యువతి తీవ్రముగా ధ్యానంలో నిమగ్నురాలై వేరెందునను మన
వెళ్లనీయక. బ్రాహ్మణుని యిల్లు విడచి దేశటనము చేయుచుండ,
ణదేశం చేరెను. నవయౌవన యువతికా బయలుదేరిన నీమె దేశ
చాల సంవత్సరములు తిరుగుచు యెచ్చటెచ్చటనో నిష్ఠలో
ండిరి. దక్షిణ దేశమున నెల్లూరు జిల్లా, వెంకటగిరి నుండి
ర్కాడు జిల్లా, అంబూరు. గుడియాత్తం వరకు స్వేచ్ఛగా
చుచుండిరి, ఇట్లు సంచారముచేసే సమయమున సొరకాయ
దర్శించి వారిపద్ద దీక్ష పొందినట్లుగా వారే చెప్పుదురు.
మూలమున ఆమె సొరకాయ సిద్ధుల శిష్యురాలని లోక
ను

శాటనము చేయుచుండిన సొరకాయ సిద్ధులవారి శిష్యురాలు.
నిలిచివుండవలెనని ఉద్దేశం కలిగినేమో సమూహ మెరుగు
నొకరోజు చిత్తూరు జిల్లాలో కాళహస్తికి సమీపమున నుండు
న్నవి" యనుగ్రామ సరిహద్దున రస్తాకు ప్రక్కన వృక్ష నీడన
ా.ముతో తమ ఒక్క మూటలు ముల్లెలతో శయనించి ఉండెను
లు వారి తేజస్సును జూచి ఆకర్షింపబడిరి. వీరి ముఖమున
జస్సు వెలుగుచుండెను. వీరు సదా మౌనంగానే వుండినందున,
వరుగాని సంభాషించ వీలుపడనందున వీరి వూరు పేరు నెవ
ారించ లేదు. ఈమె యెల్లప్పుడును మూటలు ముల్లెలు మోసు
వుచుండిన కారణమున వీరిని "మూటలమ్మ" యని జనులు
ారు. ఈనామమే వీరి జీవితము వరకు నిలచివుండినది. ఈమె
మము ఎవరుగాని ఎఱుగరు.

ాటలమ్మగారు కాళహస్తి గ్రామంలోనను, ప్రక్క గ్రామం
బిక్షాటనముచేసి భుజించువారు. వీరిట్లు తిరుగు చుండిన కాలమున
భక్తులు వీరివలన ఆకర్షింపబడినవారై వీరిని తమ యిళ్ళయందు
ప్రార్థించి, వారికి సత్కారంబుల నొసంగి వారి యను
పొంది గొప్ప ధనికులైరి. బ్రహ్మత్వం పొందినవారిని ఎవరు
ున పూజించినవారికా భావం లభించును. ఆశ్రయించినవారిని
వనుగ్రహించుచు. యితరుల గృహములలో నిలిచి, నిలువక
'లముండిరి. తరువాత, తాను కడపట నిలిచి నిర్యాణం అవుటకు
'క యేకాంతస్థలం చేర తీర్మానించుకొని, అక్కుర్తియను
్ చేరి, బైలుభూమియందున నిర్మానుష్యమైన చోట చేరిరి.
లు వీరు నివసించుటకుగాను ఒక పూరియిల్లు తయారుచేసి
. యీ స్థలం రేణికుంట గూడూరు యినుపదారిలో అక్కుర్తి
ల్వేస్టేషనుకు సుమారు రెండు ఫర్లాంగుల దూరాన్న వున్నది.
ిని నివసించు చుండిన పూరియిల్లు యీ నాటికిని చక్కగా
ిడివున్నది.

ాటలమ్మగారు పెక్కు సంవత్సరాలు పూరియింట నివసించు
. వీరి భక్తులు వీరికి భోజనమిడి వీరిని ఆదరించుచు వచ్చారు.
రి పేరు ప్రఖ్యాతి దేశమంతటా వ్యాపకమయ్యేను. నెల్లూరు.
ప,కంప్టా గోదావరి విశాఖపట్టణం,కర్నూలు,జిల్లాల నుండి ఇంకా
వేలూరు మొదలగు మండలములలో నుండి చాలమంది ప్రజలు
్మతేజస్సుచేత ఆకర్షింపబడి. వీరి దర్శనానికి వచ్చి వీరి యను
ం పొంది పోవుదురు. వీరి కరుణా కటాక్షమువలన భక్తులుండిన
ు వీడి ధన్యులైరి. వీరి కుటీరమునకు సమీపమున సామాన్యంగా
పోజాలరు, తగుమైనవారు వచ్చినంతట వారిని రావించ
హించి పంపుదురు, అట్లుకానిచో దూరంగా వచ్చునపుడే రాళ్ళను
రిమివేయుదురు. ఈ మెయందు పనులు చాల భయభక్తులతో
చుచుందురు. ఒక్కొక్క సమయమున రాత్రికాలంలో వీరు

ంచుండిన కుటీరము అగ్నివలన దగ్ధమైపోవునట్లు చుట్టు గ్రామములకు కనబడును. అప్పుడు వూరి వారందరు అగ్ని కై పరుగునవచ్చి చూడగా అచ్చటేమి వుండదు. ఇట్లగుపడు నేమిగా నుండవచ్చును, యోగినియొక్క ఆత్మజ్యోతియే హా? ఈలాగు దైవస్వరూపిణియై మానవులమధ్య వెలుగుతూ సారమయి సిద్ధులవారి శిష్యురాలనని చెప్పుకొనుచు, పెక్కు రములు తమ గురువుగారివలె తన్నాశ్రయించినవారి ననుగ్ర ం, తానుండిన ప్రదేశమును పుణ్య ప్రదేశముగా జేసిరి.

ూటలమ్మగారి మాటలు వచ్చిన యీనాటికి వారి నెరిగినవారు వ్యసములలో అంజలిహస్తులై వారిని ధ్యానింతురు. ఈ జ్యోతి రు 1949 వ సంవత్సరం నిర్యాణము చెందిరి. వీరిని. వీరుండిన ునకు సమీపాన సమాధిచేసి, సమాధిపై యిటుకసున్నంతో న్న గుడివలె కట్టబడి వున్నది. జ్యోతియమ్మకు అంజలి.

చట్టి పరదేశి

ంందొమ్మిదవ శతాబ్దంత్యమున తోభాస్వామి యను గొప్ప యోగి వేలూరులో ప్రఖ్యాతిగా వెలుగుచుండిరి. వారియందు జనులకు క్తి విశ్వాసముండినది. అనేకులు వారి నాశ్రయించుచుండిరి. యొక్క పరిపక్వమునకు తగినట్టు వారనుగ్రహింతురు.

ట్లున్న సమయమున బెంగుళూరులో సర్కారు పనిలోవుండిన ్యోగికి భౌతిక జీవితమందు విరక్తి కలిగి ఉద్యోగమును వదులు వారు ఉత్తమమైన జ్ఞానమార్గంలో ప్రవర్తించుచుండిరి. వారు క్ష కలిగి అందుకు తగు సద్గురువులను వెదకుచు దేశాటనం ప్పుడే వేలూరులో తోభాస్వాములవారిని జేరి వారివద్ద ఉపదేశం ని తెలుస్తున్నది. ఈ ఉత్తమ విరాగి నడుమున నొక చిన్న రించి, చేతిలో భిక్షాపాత్రగా నొక మట్టిపాత్ర [(చట్టి) అర (చట్టి)] నెత్తుకొనిపోవుదురు. అందువలన వీరిని చట్టి పరదేశి యనే నామముతో లోకులు పిలువసాగిరి.

ారకాయసిద్ధులు నారాయనివనమందు చక్కగా నమరినవారై ని అనుగ్రహించుచున్న కాలాన్ని చట్టి పరదేశిగారు వారియొక్క స్థితి, శక్తి ప్రభావాలు విని వారివద్ద అప్పుడప్పుడు వచ్చి చేస్తూ ఆనంద పడుచుండిరి. ఇట్లుండగా ఒకరోజు వీరిరువర్లు ండానికి ఎదురెదురుగా కూర్చున్నారు. ఏదో ఒక తాంత్రిక చేస్తుండగా, ఆ సమయంలో సిద్ధులవారు పరదేశిగారికి దీక్ష, యోగంలో పైస్థితులంజేయ అనుగ్రహించరని తెలుస్తున్నది. ానికి తరువాత పరదేశిగారు "ఆనందగురువే. ఆనంద అని సిద్ధులవారిని భక్తి పారవశ్యముతో స్మరింతురు. గురు అంతరాత్మయందు చాల ప్రేమవుండినది.

ట్టి పరదేశిగారియొక్క శిష్యులు జీవన్ ముక్తులు. అపూర్వమైన
క్తి కలవారు. ఒకే సమయమున పెక్కుచోట్ల కనపడు సిద్ధి కలిగిన
రివలన అనుగ్రహింపబడిన భక్తులు పెక్కురు కలరు.
కణ్ణుకుట్టిస్వామి అనువారు అగ్రగణ్యులు. వారుకూడా ఒక
ాగి. జీవన్ ముక్తులు. సొరకాయసిద్ధులవారు మద్రాసులో ఒక
దిగి వుండినప్పుడు కణ్ణుకుట్టిస్వామి వారచ్చటికి వెళ్ళారు.
యంలో సిద్ధులవారు "నా తమ్ముడు వస్తున్నాడు" అని అచ్చట
రికి చెప్పారు.

ట్టి పరదేశియార్లు సొరకాయ సిద్ధుల జీవితకాలంలోనే మద్రాసున
మాధి జెందిరి. ఆయన నిర్యాణ సమయంలో సిద్ధులవారు
మైళ్ళ దూరాన్న నుండిరి. అయినను వర్తమానమును దివ్య
తెలుసుకుని "అయ్యో నా ప్రేమ బాలుడు పోయినాడే, మరిగి
డే. నేనేమి చేయుదును" అని దుఃఖించిరి చట్టి పరదేశిగారు
ట్టిన భౌతిక శరీరాన్ని మదరాసు నుండి తిరువతియూరుకు
ోయి రస్తాప్రక్కన సమాధి చేయించి, అందుపై గుడి ఒకటి
అచ్చట నిత్య పూజలు, గురుపూజలు వారి భక్తులవలన
బడుతున్నవి. పరదేశిగారు జీవన్ ముక్తులు, వారి భక్తగోష్ఠి
క.

రదేశిగారి చరిత్రనుండి సొరకాయ సిద్ధులవారు ఒక ఉత్తమ
బ్రహ్మజ్ఞానదాత' అని తెలుస్తున్నది.


———

మడుగు స్వాములు:

కాళహస్తి తాలూకాలో 'మన్నెసముద్రం' అను గ్రామం కలదు.
మించు 1921-వ సంవత్సరం మంచి పొడుగు గాత్రమగు ఒక
ఆ గ్రామానికి వచ్చిరి. వారికప్పుడు సుమారు యేబది సంవత్స
యస్సుండును. వారెల్లప్పుడు యోగనిష్ఠలోనే ఉందురు. ఆకలై
క్ష మాచించి భుజింతురు. ఎవరితోడను విశేషంగా మాట్లాడరు.
క్క గాంభీర్యమైన ప్రవర్తనచేత జనులు వారియందెక్కువ
క్తులు చూపిరి.

న్నె సముద్రం ఒక మడుగు వున్నది. స్వామివారు ఆ మడుగులో
చేసి, గట్టున ఒక చెట్టు నీడలో అమరి ఉందురు. అందువలన
మడుగుస్వామియని కారణనామము కలిగెను. కాలక్రమాన్న
కలిసి వర్తించువారివద్ద తమ స్వగ్రామం 'కుట్రాలం' అని
న్నారు. అయినను మొదట వచ్చిన పేరుతోనే జనులు వారిని
చిరి.

స్వాములవారు గొప్ప యోగి అరవభాషలోనే సంభాషింతురు.
డు తన్మయ స్థితిలోనే వుందురు. ఎవరైన బలాత్కారంగా
న, ఆ సమయంలో తన ధ్యానస్థితినుండి వెలువడి, కోరిన
వుత్తర మొసంగి, మరల ధ్యానస్థితికి వెళ్ళిపోవుదురు. వారిని
గా ఆశ్రయించిన వారిని అనుగ్రహించుచుందురు. వారికోరికలు
గును. స్వాముల వారున్నచోట కలరా, మశూచికం మొదలగు
ధులు తొలగిపోవును. అందువలన యెచ్చటెచ్చట అంటు
కనపడుతవో అచటికి జనులు వారిని పిలుచుకునిపోవుదురు.
న్నిధ్య మాత్రమున జాడ్యములు పాలిపోవును. స్వాములవారు



మూటలమ్మ సమాధి
ఆమె కడపటిరోజులలో నివసించిన పాక వెనుక ఉన్నది



కుమా౹ ప్పంస్వామి



మదుగుస్వామి

ంద్రం గ్రామాన్న సుమారు పన్నెండేండ్లు నివసించి ఉండి
'యేర్పేడు' గ్రామమునకు సమీపాన నున్న 'బుగ్గ' అను
జేరి రెండు సంవత్సరాలు నిలిచివుండిరి. తరువాత కాళహస్తి
చేరి. అచ్చట పదునారేండ్లు వుండి కడపట 1951-వ సంవత్స
ంబదేండ్ల వయస్సున మహా సమాధి చెందారు.

దుగు స్వాములవారి పూర్వ వృత్తాంతం మనకు తెలియదు.
ఒక సమయమున వైరాగ్యం కలిగి, గృహమును విడిచిపెట్టి
ం చేయుచుండిన కాలమున సొరకాయ సిద్ధులను దర్శించి.
అనుగ్రహింపబడిరని వారే అప్పుడప్పుడు చెప్పుచుందురు.
రువుల వారి యనుగ్రహం సంపూర్ణంగా పొందినవారు. ఇంతకు
పేజీలలో చెప్పబడిన మూటలమ్మను సొరకాయ సిద్ధుల శిష్యులు
స్వాములవారును సమకాలికులు. ఒక సమయమున వారిరువురును
నిరి అప్పుడిరువురును ఒకరికొకరు కొంతదూరం వీపుచూసి
వారిభాషలో కొంతసేపు మాట్లాడి, ఎవరి త్రోవన వారు వెళ్ళి
యోగుల ప్రవర్తన సామాన్యులకు అగోచరం. సొరకాయ
రి ఉత్తమ శిష్యులలో మన్నె సముద్రం మడుగు స్వాములు

ముంత పరదేశి

ముంత పరదేశి సాతాని కులమునకు చెందినవారు. వీరు చదువుకున్న
ఆక్సారి డిపార్టుమెంటులో వుద్యోగం చేసిరి. హఠాత్తుగా తన
గాన్ని. గృహాన్ని. బంధుమిత్రుల్ని వదలి వైరాగ్య దీక్షతో
ు చేరిరి ప్రస్తుతం రైల్వే ఆడిట్‌గా వుండు స్థలం ఆకాలంలో
ట అని పిలిచిరి వీరు తన ఆహారాన్ని భిక్షమెత్తి రాణీ తోటలో
వి ధ్యాననిష్ఠలో కాలం గడుపుచుండిరి.

ఇట్లుండగా మద్రాసు గిడ్డంగివీదిలో ఒక వైశ్యవర్తకుడు కడుపు
తో చాలాకాలంగా బాధపడుచుండెను. ఎందరో వైద్యులవలన
పొందినను బాధ నివారణకాలేదు. అప్పుడతనికి ఒకరు నారా
వంలో వుండు శ్రీ సొరకాయలస్వామివద్దకు పోయి వారిని
న బాధ నివారణ అగునని చెప్పిరి ఆ విధంగానే వైశ్యుడు
పుష్పాదులలో నారాయణవనం వెళ్ళి స్వాములవారిని దర్శించి
ుట నిలబడెను, అప్పుడు స్వాములవారతనిని చూచి నీవెందు
ొచ్చితివి? రాణీ తోటలో వున్నవానివొద్దకు పొమ్ము అని సెల
. వైశ్యుడు మద్రాసు తిరిగి వచ్చి రాణీ తోటలో ముంత పర
ించి నమస్కరించి, తన కడుపునొప్పి గురించి, నారాయణవనం
ీ సొరకాయ స్వాములవారి యాజ్ఞప్రకారం తానక్కడికి వచ్చి
లిపెను. ముంత పరదేశి కొంతసేపు శ్రీ సొరకాయ స్వాములవారి
కం అడిగి, విని "ఇప్పుడు నీకు కడుపునొప్పి పోయినదా?"
శ్యుని ప్రశ్నించిరి. వైశ్యుడు కొంతసేపు యోచించి, కడుపుబాధ
పోయినదని చెప్పి, పరదేశిగారికి నమస్కరించి వెళ్ళెను.

ఈ సంఘటనాన్ని దీర్ఘంగా ఆలోచించి, తనను శ్రీ సొరకాయ
ులవారు వారివద్దకు రమ్మని యాజ్ఞాపించినట్లు జ్ఞానోదయం కలి

ౖతపరదేశిగారు గ్రహించారు. పిమ్మట నారాయణ వనానికి ంరి వెళ్ళి, శ్రీ స్వాములవారి యెదుట నిలబడగా వారిద్దరికి యీ సంభాషణ జరిగినది.

వారు: "నీ వెవరవు? ఇక్కడి కెందులకు వచ్చితివి? నిన్నెవరు మ్మనిరి?

రదేశి: "కడుపు నొప్పితో బాధపడుచుండిన వైశ్యునితో, న్ను వద్దకు రమ్మని సెలవిచ్చిన దున వచ్చితిని."

వారు: "అట్లయిన ఆ శిధిలమైన పోలీసు స్టేషను ప్రక్కన వుండుము."

రదేశి: "నేను మీవద్దకు జ్ఞానోపదేశం పొందుటకు వచ్చితిని."

వారు: "ఓ! అలాగా, అట్లయిన నీవు నేను చెప్పిన స్థలమున 6 నెలలుండుము అటు తరువాత బుధవారమునాడు మధ్యాహ్నం 12 గంటలకు నాకు కన్పడుము."

